TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 117 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, మార్చి 28, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## ఢిల్లీ చేరుకున్న సీఎం రేవంత్, డిప్యూటీ భట్టి

### కాంగ్రెస్ కమిటీలో ఎంపి స్థానాలపై తుది నిర్ణయం

### 8స్థానాలపై చర్చించనున్న నేతలు

**న్యూఢిల్లీ, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలో సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరు కానున్నారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న లోక్‌సభ స్థానాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. ఇప్పటికే 2 దఫాల్లో 9 మందిని ఏఐసీసీ ప్రకటించింది. 8 స్థానాలు ఖమ్మం, భువనగిరి, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్‌పై సమావేశంలో చర్చించి సీఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది. 8 స్థానాల్లో 6 స్థానాలపై ఒక అభిప్రాయానికి వచ్చినట్టు సమాచారం. మూడు స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం, భువనగిరి, నిజామాబాద్ స్థానాలపై కాంగ్రెస్ నేతలు కుస్తీ పడుతున్నారు. ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మల్లు నందిని, తుమ్మల యుగంధర్, రాజేంద్ర ప్రసాద్‌లు టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరి నుంచి టికెట్ కోసం చామల కిరణ్, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, గుత్తా అమిత్, కోమటి రెడ్డి ఫ్యామిలీ ప్రయత్నాలు చేస్తోంది. నిజామబాద్ టికెట్ బరిలో జీవన్ రెడ్డి, సునీల్ రెడ్డి, అనిత రెడ్డి ఉన్నారు. రాత్రికి అన్ని స్థానాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే హస్తం శ్రేణులు ఉండనున్నాయి. పార్లమెంట్ స్థానాల వారీగా సమీక్షలు చేస్తూ రేవంత్ దిశానిర్దేశం చేస్తున్నారు.

# లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

### మధ్యంతర బెయిల్ నిరాకరించిన హైకోర్టు

**న్యూఢిల్లీ, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు. తన అరెస్ట్‌ను, ఈడీ కస్టడీకి పంపుతూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తనను అక్రమంగా ఈడీ అరెస్ట్ చేసిందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. బుధవారం ఈ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించింది. అయితే.. తనకు ఉపశమనం లభించవచ్చని ఆశించిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అందుకు బదులుగా.. ఈడీకి న్యాయస్థానం ఒక నోటీసు జారీ చేసింది. కేజ్రీవాల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు గాను ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈడీకి కోర్టు సమయం ఇచ్చింది. దీంతో.. కేజ్రీవాల్ ప్రస్తుతానికి జైలులోనే ఉండాల్సి ఉంటుంది. కాగా.. విచారణ సమయంలో ఇరువర్గాలకు చెందిన న్యాయవాదుల మధ్య వాడీవేడీగా వాదనలు కొనసాగాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత సిట్టింగ్ సీఎంను అరెస్ట్ చేయడం సరికాదని కేజ్రీవాల్ తరపున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్‌ను వెంటనే ఈడీ కస్టడీ నుంచి రిలీజ్ చేయాలని కోరారు. కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీని నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే ఈడీ అరెస్ట్ జరిగినట్లు ఆయన కోర్టు ముందు ప్రస్తావించారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50 ప్రకారం కేజ్రీవాల్ స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదని అన్నారు. కేజ్రీవాల్ ప్రాథమిక మానవ హక్కులను ఈడీ ఉల్లంఘించిందని, నేరాన్ని నిర్ధారించడంలో ఈడీ విఫలమైందని పేర్కొన్నారు. కేజ్రీవాల్ ఈడీ అరెస్ట్ రాజకీయ పరమైందని ఆరోపించారు. అటు.. ఈడీ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తమ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్నాక.. ఢిల్లీ హైకోర్టు పైవిధంగా స్పందించింది.



## ఫోన్ ట్యాపింగ్ నిందితులను వదలం

### మంత్రి కొండా సురేఖ వెల్లడి

**వరంగల్, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను వదిలిపెట్టబోమని ఆమె అన్నారు. తన భర్త కొండా మురళీ ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. బీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని ఆమె వ్యాఖ్యానించారు. సీఎం కూతురుగా ఉన్నప్పుడు లిక్కర్ అక్రమ వ్యాపారం చేశారని కొండా సురేఖ ఆరోపించారు. అవినీతి సొమ్ముతో కేసీఆర్ కుటుంబం కోట్లకు పడగలెత్తిందని ధ్వజమెత్తారు. కాళేశ్వరం అవినీతిలో బీజేపీకి వాటా ఉందని, మేఘా కృష్ణారెడ్డి బీజేపీకి వెయ్యి కోట్ల రూపాయలను పార్టీ ఫండ్‌గా ఇచ్చారని ఆరోపించారు. అందుకే కాళేశ్వరం అవినీతిపై నోరు మెదపడం లేదని అన్నారు. ఇక మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి మాట్లాడుతూ.. కొత్త-పాత కార్యకర్తలను కలుపుకుని పోతామని అన్నారు. వారంలో ఐదు రోజులు క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటామని ప్రజలు, పార్టీ శ్రేణులకు ఆయన హామీ ఇచ్చారు.

## ఇడుపులపాయలో వైఎస్ సమాధివద్ద నివాళి



- ఎన్నికల ప్రచార బస్సుకు ప్రారంభం
- తల్లి విజయమ్మ ఆశిస్సులు తీసుకున్న జగన్

**అమరావతి, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార బస్సు యాత్రను ప్రారంభించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని తండ్రి వైఎస్సార్ సమాధివద్ద నివాళి అర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా తల్లి విజయమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. 21 రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలల్తో మేమంతా సిద్ధం పేరుతో బస్సుయాత్ర, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసిన జగన్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపారు.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఓటర్లు మార్పు కోరుకుంటున్నారు



## బిజెపి కూటమికి 400 సీట్లు దాటడం ఖాయం

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై

**చెన్నై, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

తమిళనాట ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిజెపికి గతంలో లేనంతగా ప్రజల్లో ఆదరణ పెరిగిందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై అన్నారు. తమిళనాడులో ద్రవిడ పార్టీల వ్యామోహం నుంచి ప్రజలు బయటపడే ఆలోచన చేస్తున్నారని అన్నారు. అందుకే ఇప్పుడు మార్పు రాకుంటే మరెప్పుడూ రాదని, అందుకోసం తాను నిరంతరం శ్రమిస్తున్నానంటూ కోయంబత్తూర్ లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అన్నామలై అన్నారు. కోవై లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని తిరుప్పూర్ జిల్లా పల్లడం శాసనసభ నియోజకవర్గంలో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్పును కోరుకుందామని అంటూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అన్నామలై మాట్లాడుతూ... ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు వ్యత్యాసమైనవని, ఈ ఎన్నికల్లో బీజేపీ తప్పక గెలవాల్సి ఉందన్నారు. 400 స్థానాలు బీజేపీ చేజిక్కించుకొనేలా ఓటర్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అందుకోసం విరామం లేకుండా శ్రమిస్తున్నారన్నారు. తన తల్లిని చూసి రెండు నెలలు గడించిందన్నారు. ఈ నియోజకవర్గ ప్రస్తుత ఎంపీ ఎవరో కూడా ప్రజలకు తెలియదని, కానీ తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నో సార్లు నియోజకవర్గంలో పర్యటించానని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అవసరమని, తనకు అవకాశం కల్పిస్తే సాధించుకు వస్తానని తెలిపారు. బీజేపీ(ఃఏఖ) అధికారంలో ఉన్న గుజరాత్‌లో 50 శాతం వ్యవసాయం పెరిగిందని, కానీ, రాష్ట్రంలో 14 శాతం తగ్గిందన్నారు. బీజేపీ కూటమి అభ్యర్థులను 40 నియోజకవర్గాల్లో గెలిపించాల్సిన అవసరం తనపై ఉందన్నారు. అందువల్లే తాను కలుసుకోలేదని భావించకుండా, మోదీయే అన్నామలై అనుకొని ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరో ఐదేళ్లు మీకు సేవ చేసుకొనే అవకాశం తనకు కల్పించేందుకు మరో 25 రోజులు మాత్రమే ఉన్నాయని అన్నారు.

# మోడీ ధృతరాష్ట్ర కౌగిలి రాజకీయాలు !

ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం వల్ల ప్రయోజనం ఉంటుందా అన్న అనుమా నాలు చాలామందికి ఉన్నాయి. ఎందుకంటే ఏపిలో, తెలంగాణలో ఏదో కేసుల్లో అందరినీ ఇరికించి ఏడ్పించినవారే. రేవంత్ రెడ్డిని కేసులో ఇరికించిన కెసిఆర్‌కు భంగపాటు తప్పలేదు. అలాగే జగన్ కూడా టిడిపి వారిని అరెస్ట్ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని నడిపారు. ఈ క్రమంలో రాజకీయాలను పరిశీలిస్తే కక్షసాధింపు రాజకీయాలను ప్రజలు సహించరని గుర్తించాలి. అక్రమాలు లేదా అన్యాయాలు జరిగితే అన్ని కేసులను ఒకే తరహాలో చూసి, వాటిపై చర్య తీసుకోవాలి. కేజ్రీవాల్ అరెస్ట్, కవితల అరెస్ట్ మోడీ ప్రభుత్వానికి సాధారణంగానే కనిపించవచ్చు. కానీ ఇంతకన్నా ఘోరంగా ఉన్నాయనుకుంటున్న కేసుల్లో ఇడి రంగంలోకి దిగడం లేదు. ఏపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్, అంతకుముందు చంద్రబాబుల అవినీతి విషయంలో పెద్దగా దర్యాప్తు సాగలేదు. అందుకే ప్రజలకు కేంద్రం దర్యాప్తులపై అనుమానాలు ఉన్నాయి.

తెలంగాణలో మోదీ పర్యటించిన రోజే కేసీఆర్ కుమార్తె కవితను ఢిల్లీ మద్యం కేసులో అరెస్టు చేశారు. సరిగ్గా వారం రోజులకు ప్రధాని భూటాన్‌లో ఉన్నప్పుడు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. కవిత అరెస్టుతో కేసీఆర్ ఆత్మరక్షణలో పడిపోయారు. ఇది కెసిఆర్ ఊహించివుండడు. ఇక కేజ్రీవాల్ అరెస్టు వల్ల వచ్చే రాజకీయ పర్యవసానాలను ఎదుర్కోవడానికి కూడా బిజెపి సిద్ధమై ఉండే వుంటుంది. అందుకే ఈ ఇద్దరి అరెస్ట్‌ను ప్రజలు పెద్దగా స్పందించడం లేదు. ఎందుకంటే ఇంతకన్నా ఎక్కువగా అక్రమాలు, అన్యాయాలు చేసిన వారిని వదిలి పిచ్చుకలపై పడ్డారన్న భావన ప్రజల్లో ఇప్పుడిప్పుడే చర్చ సాగుతోంది. అందువల్ల అవినీతికి సంబంధించిన ఎలాంటి కేసులైనా వదలకుండా ముందుకు సాగితేనే బిజెపి నిజాయితీ గురించి సానుకూలంగా స్పందిస్తారు. ఈసారి ఢిల్లీ ఎన్నికలు ఆరవ దశలో మే 25న నిర్ణయించారు. అంటే కేజ్రీవాల్ అరెస్టు జరిగిన రెండు నెలలకు ఢిల్లీలో ఎన్నికలు జరుగబోతున్నాయన్నమాట. ఢిల్లీలో పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడానికి ఈ మాత్రం సమయం చాలునని నరేంద్రమోదీ అంచనావేసుకుని ఉంటారని అనిపిస్తోంది. ఢిల్లీలో గత ఎన్నికల్లో ఏడుకు ఏడుసీట్లు గెలిచిన బీజేపీ ఈసారి ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ చేతులు కలపడంతో కొంత ఎదురు గాలి తప్పదని భావించి ఉంటుంది. కేజ్రీవాల్‌ను అరెస్టుచేయడం ద్వారా ఆప్‌ను పూర్తిగా అణచివేయాలన్న లక్ష్యం మోడీలో కనిపిస్తోంది. అంతెందుకు మోడీ తన హయాంలో ప్రాంతీయ పార్టీలను దగ్గరకు తీసుకోవడం, వాటిని తుదముట్టించడం అన్న యత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో మోడీ వల్ల ప్రజలకు అంతా మంచే జరిగితే ప్రజలు వీటిని పెద్దగా పట్టించుకోరు. అలాకాకుండా తన రాజకీయ ఎదుగుదలకు అడ్డంగా ఉన్న పార్టీలను మట్టుబెట్టి, ప్రజలను కూడా ధరలు ఇతరత్రా జిఎస్టీ లాంటి పన్నులుతో దెబ్బ తీయాలని చూస్తే ప్రజలకు కూడా ఎక్కడో ఒకచోట గట్టిగా దెబ్బకొడతారని బిజెపి గుర్తిస్తే మంచిది. అందుకే కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత పరిశీలిస్తే ఢిల్లీ ఎన్నికల షెడ్యూలే కాదు, ఇతర రాష్ట్రాల్లోఎన్నికల తేదీలు కూడా బీజేపీ వ్యూహరచనకు అనుగుణంగా ఉన్నాయని గమనించవచ్చు. బీజేపీ పెద్దగా ప్రభావం చూపలేని తమిళనాడు, కేరళ ఎన్నికలు మొదటి రెండు దశల్లోనే ఎన్నికలను నిర్వహిస్తున్నారు. బీజేపీ తనకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికలను వివిధ దశల్లో చివరి వరకూ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్‌కూ, బీజేపీకీ మధ్య ముఖాముఖి పోటీ జరిగితే బీజేపీదే పై చేయి అవుతుందని మోదీ భావనగా కనిపిస్తోంది. అందుకే ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తే కాంగ్రెస్ చచ్చిన పాము కనక దాని సంగతి తరవాత చూసుకో వచ్చన్న భావన ఉన్నట్లుగా కనిపిస్తోంది. తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వాన్ని, గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఒకే గాటన కట్టి విమర్శలు చేయడం వల్ల కూడా బిజెపికి పెద్దగా లాభం ఉండదు. ఇక్కడ కవితను అరెస్ట్ చేయడం వల్ల బిఆర్ఎస్÷-ను దెబ్బతీయడం జరగవచ్చు. కానీ అప్పుడే రేవంత్‌పై నిందలు వేస్తే మాత్రం ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని బిజెపి గుర్తిస్తే మంచిది. తెలంగాణలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దూకుడును తట్టుకొని బీజేపీ ప్రభంజనం సృష్టించడం కూడా అంత సులువు కాదు. 17 సీట్లు గెలుస్తామని చెప్పడం అతిశయోక్తి కాక తప్పదు. మోదీ ఎంత బలవంతుడైనా స్థానిక నేతలు బలంగా లేకపోతే విజయం సాధించడం కష్టం. స్థానిక నాయకత్వం బలంగా లేకపోవడం కారణంగా తెలంగాణలో కనీసం 17మంది గట్టి నాయకులను తయారు చేసుకోలేక పోయారు. ఇతర పార్టీ నేతల్ని, వ్యాపారస్తుల్ని లాగి వారికి అప్పటికప్పుడే సీట్లు ఇవ్వడం చూస్తే దీనిని అర్థం చేసుకోవచ్చు. ఇక ఆంధ్రప్రదేశ్‌లోనూ బిజెపికి సొంతంగా బలం లేదు. అక్కడ పొత్తులో భాగంగా టిడిపి, జనసేన ఊపులో ఒకటి రెండు సీట్లు గెలిస్తే ఎక్కువే. ఆరు సీట్లకు పోటీ చేస్తున్న బీజేపీని తెలుగుదేశం గెలిపిస్తే తప్ప గట్టెక్కలేరు. కేరళలో కేంద్ర మంత్రులతో పోటీ చేయించినా ఖాతా తెరుస్తుందా అన్నది అనుమానమే. కర్ణాటకలో కూడా బీజేపీ గత ఎన్నికల్లో 28కి 26 సీట్లు గెలిచినా ఈసారి అన్నిసీట్లు గెలవడం సాధ్యపడదని ప్రచారం సాగుతోంది. అధికారం పోవడంతో మళ్లీ యడ్యూరప్పకు ప్రాధాన్యత పెంచారు.

# రంజిత్‌రెడ్డి అంటే జనానికి ఏం తెలుసు

## ఆయనను ఎంపిగా గెలిపించాకనే ప్రజలకు పరిచయం

## కేవలం అధికారం, ఆస్తుల కోసమే కాంగ్రెస్‌లో చేరిక

## చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి తీరుపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని చెప్పిన చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి.. కేవలం అధికారం, ఆస్తుల కోసమే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రంజిత్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చి గెలిపించుకున్న తర్వాతనే, ఆయన ఎవరో ప్రపంచానికి తెలిసిందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలతో కేటీఆర్ సమావేశమై, లోక్‌సభ ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2019లోనే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి గెలిపించారని గుర్తు చేశారు. రంజిత్ రెడ్డికి రాజకీయంగా పార్టీలో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. నియోజకవర్గంలో కూడా ఆయనకు స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేశారు. పార్టీ సీనియర్ నాయకురాలు కవిత తన సోదరి అని చెప్పుకునే రంజిత్ రెడ్డి.. ఆమెను అరెస్టు చేసిన రోజే నవ్వుకుంటూ కాంగ్రెస్ పార్టీలో చేరిన స్వార్థపరుడు అని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళాడు అని చర్చించుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. గతంలో ఎన్నికలకు ముందు అప్పటి మాజీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి కూడా పార్టీ కన్నా తానే ఎక్కువ అనుకొని ఇతర పార్టీలోకి వెలితే ఫలితం ఏమైందో అందరికీ తెలుసు. ఒక పార్టీ కన్నా తానే పెద్ద అనే అహంకారం ఉన్న వ్యక్తులు రాజకీయాల్లో గెలవరు. అదే నిజమైతే దేశంలో పార్టీలు ఉండవు. స్వతంత్ర అభ్యర్థులే గెలుస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనసులు కలిసినంత మాత్రాన? మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం అని కేటీఆర్ పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రచారంలో ప్రస్తావించాల్సిన అంశాలపై రోజుకో నియోజకవర్గం నేతలతో మాట్లాడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని నేతలతో సమావేశమయ్యారు. గత ఎన్నికల్లో చేవెళ్ల నుంచి విజయం సాధించిన రంజిత్ రెడ్డి ఈ మధ్య కాలంలోనే కాంగ్రెస్‌లో చేరారు. దీనిపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీ వీడిపోతున్న వారిని, ముఖ్యంగా ఎంపీ రంజిత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రవ విమర్శలు చేశారు.



పార్టీ సీనియర్ నాయకురాలు తన సోదరి అని చెప్పుకుని కవితపైన కేంద్ర ప్రభుత్వ సంస్థలు సోదాల పేరుతో దాడి చేసి అరెస్టు చేసిన రోజే.. రంజిత్ రెడ్డి నవ్వుకుంటు పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్‌లో చేరిన స్వార్థపరుడు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరు కూడా రంజిత్ రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని, పార్టీకి మోసం చేసి వెళ్ళారని చర్చించుకుంటున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి మనుసులు కలిసినంత మాత్రాన మిలాఖత్ అయినంత మాత్రనా.. కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో కలిసిపోతాయనుకోవడం వారి రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం. ఎంపీ ఎలక్షన్‌లపై కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన అయోమయం నెలకొని ఉంది. చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీకి కనీసం అభ్యర్థి కూడా దొరకలేదు. సొంతంగా అభ్యర్థి లేని కాంగ్రెస్ పార్టీ, చేవెళ్ల, మల్కాజిగిరి, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో గెలవడం అసాధ్యం. చేవెళ్ల నియోజకవర్గంలో 13న కెసిఆర్ బహిరంగ సభ



పీపుల్స్ మోటివేషన్
People's Motivation
తెలుగు దినపత్రిక
గురువారం | మార్చి | 28 | 2024



# శాశ్వత లోక్ అదాలత్ పై అన్ని శాఖల చట్టపరమైన అవగాహన శిబిరం





**కర్నూలు, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఎం.వెంకట హరినాథ్ న్యాయ సేవ సదన్ నందు అన్ని శాఖల అధికారులకు చట్టపరమైన అవగాహన శిబిరం నిర్వహించారు. కర్నూలులోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న ఈ శాశ్వత లోక్ అదాలత్ కు ప్రస్తుతం రిటైర్డ్ న్యాయమూర్తి ఎం.వెంకట హరినాథ్ చైర్మన్ గా వ్యవహరిస్తునారు.ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం (ఏ ఇతర కోర్టులో పెండింగ్ లేని) కలిగి వున్న వారందరికి ఎలాంటి కోర్ట్ ఖర్చులు లేకుండా సత్వర న్యాయం అందించే ఉద్దేశ్యం తో ఏర్పాటు చేయబడిన వ్యవస్థ పర్మనెంట్ లోక్ అదాలత్. ఇది రాష్ట్ర హైకోర్ట్ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక చట్టం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడింది. ఈ తీర్పుకు ఎలాంటి అప్పీలు లేదు. ఈ వ్యవస్థ ద్వారా 10 ప్రజా ప్రయోజిత సేవ రంగాలకు సంబంధించిన సేవలలో లోపాల వలన కలుగు నష్టాలను విన్నవించి సంబంధించిన న్యాయం త్వరగా పొందవచ్చును. రవాణా సేవలు: రోడ్డు, విమాన సేవలకు సంబందించి ప్రయాణికులు తరలింపు, సరుకుల రవాణా సేవలు. టెలిగ్రామ్, టెలిఫోన్ సేవలు. విద్యుత్, నీటి సరఫరా సేవలు ఏదేని సంస్థ ద్వారా అందించే సేవలు. మునిసిపాలిటీ, గ్రామ పంచాయతీల సంబందించి: మురుగు నీటి కాల్వల నిర్వహణ మరియు ప్రజా పరిరక్షణ లాంటి సేవలు. ప్రజా ఆరోగ్యం, వైద్య చికిత్సా కేంద్రాలు: ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ సేవలు. భీమా సౌకర్యం: జీవిత భీమా, సాధారణ భీమాలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవిత భీమా, వాహన, పంటల, గృహ భీమా మొదలగు సేవలు. బ్యాంకింగ్, ఇతర ఆర్థిక సంస్థల సేవలు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేవలు. విద్య, విద్యాసంస్థలు: ప్రభుత్వ, ప్రైవేటు విద్య సంస్థల సేవలు. స్థిరాస్తి వ్యాపారం (రియల్ ఎస్టేట్): ప్లాట్స్ మరియు గృహ నిర్మాణ సేవలు. పైన తెలుపబడిన రంగాలకు సంబంధించి ఎలాంటి సేవలలో లోపంగానీ, నష్టంగానీ,అన్యాయంగానీ జరిగితే తక్షణమే పర్మనెంట్ లోక్ అదాలత్ , కర్నూలు వారికీ వినతిపత్రంతో పాటు, తగిన ఆధారాలతో సమర్పించాలి. ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా అతి తక్కువ సమయంలో న్యాయం అందజేస్తారు. పూర్తి వివరాలకు కర్నూల్లోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న పర్మనెంట్ లోక్ అదాలత్ కార్యాలయం (న్యాయ సేవ సదన్ యొక్క ఫస్ట్ ఫ్లోర్) వారిని సంప్రదించాలి.అని ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మహిళా జైలు తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్





**కర్నూలు, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎన్.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు బుధవారం కర్నూలు మహిళా జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకట నాగ శ్రీనివాసరావు ఖైదీలను అడిగి కేసుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారు ఉచిత న్యాయ సహాయం కోసం దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటగదులను పరిశీలించారు. ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలపై జైలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. జైలు అధికారులను ఖైదీల వివరాలను అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది బద్దల లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డోన్ టిడిపిలో జాతర మొదలైంది

● డోన్ నియోజకవర్గంలో కొనసాగుతోన్న వలసల పర్వం





**డోన్, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

డోన్ పట్టణ టీడీపీ కార్యాలయంలో ప్యాపిలి పట్టణానికి చెందిన డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణమూర్తి ఆయన అనుచర వర్గం వైఎస్ఆర్సిపి పార్టీనీ వీడి బుధవారం డోన్ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ కోట్ల రాఘవేంద్ర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం సుజాతమ్మ మాట్లాడుతూ... డోన్ ఎమ్మెల్యే బుగ్గ రాజేంద్రనాథ్ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారంలోకి చేపట్టాక డోన్ నియోజకవర్గం లో ఎక్కడ ఏ అభివృద్ధి జరగలేదని రాష్ట్రంలో డోన్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు కలుగుతుందని అభివృద్ధి అనేది జరుగుతుందనే ఆలోచనతో ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని రాబోవు ఎన్నికల్లో డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని వారు. గ్రామంలో చంద్రపల్లి నాగేశ్వరరావు, ఆల శ్రీనివాసులు, తోప్పల శ్రీనివాసులు, గండికోట రామసుబ్బయ్య, డోన్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్, భాస్కర్ నాయుడు, వలసల రామకృష్ణ, వెంకటేష్ చౌదరి, బుగ్గన ప్రసన్నలక్ష్మి, బుగ్గన భాస్కర్ రెడ్డి, మద్రి రమణ, ఓం ప్రకాష్, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి డిష్ రఫీ, గుటి పల్లి ముల్ల, రాజారవి,కుమారుడు రాజా సాకేత్,సిభిల్లి రంగన్న,లారీ ఓనర్ మనోజ్,ఆర్యవైశ్య సోదరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి



**కల్లూరు/ పాణ్యం, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

కల్లూరు మండలం బోల్లవరం గ్రామానికి చెందిన వైసిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ నాయుడుతో పాటు 100 కుటుంబాలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి కండువా వేసి పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామాంజనేయులు, పూసలూరు ప్రభాకర్ రెడ్డి, బొల్లవరం గ్రామ నాయకులు జోగేశ్వర్ రెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన తుగ్గలి మండల నాయకులు



**తుగ్గలి/ పత్తికొండ, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు బుధవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బత్తిన వెంకటరాముడికి తగిన హోదా ఇస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. బత్తిన వెంకటరాముడు కర్నూలు జిల్లా ఎంపీ టికెట్ కోసం పోటీ పడిన విషయం తెలిసిందే, కానీ సర్వేల ఆధారంగా ఆస్థానం వేరే అభ్యర్థికి కేటాయించారు. కార్యక్రమంలో టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నంపల్లి సర్పంచ్ వెంకటపతి, హోసూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కడమకుంట్ల మాజీ సర్పంచ్ పకీరప్ప, జిల్లా తెలుగు యువత ప్రెసిడెంట్ బత్తిన కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్‌లో పర్యటించిన స్టెల్లా సతీష్



**కర్నూలు, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల ప్రచారంలో భాగంగా కర్నూలు పట్టణంలోని 40 వ వార్డులో కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ సతీమణి స్టెల్లా సతీష్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా యూత్ వింగ్ జనరల్ సెక్రటరీ గిరి ప్రసాద్, కోడుమూరు నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ మహేష్ టోల్గేట్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలో 55వ ర్యాంకు సాధించిన సరస్వతి విద్యానికేతన్ విద్యార్థి

**దేవనకొండ, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**



దేవనకొండ లోని సరస్వతి విద్యానికేతన్ యూపీ స్కూల్ కు చెందిన ఆవుల హుమ్సిక వర్షని మార్చి 10వ తేదీ జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రవేశ పరీక్షలో జిల్లాస్థాయిలో ఓసి కేటగిరిలో 55వ ర్యాంకు సాధించి కర్నూలు జిల్లా పత్తికొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ కృష్ణమూర్తి మరియు ముజ్బుర్ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ... విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## నంద్యాలలో ఘనంగా హీరో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు






**నంద్యాల, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈరోజు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినం సందర్బంగా నంద్యాల జనసేన పార్టీ కార్యాలయం లో నంద్యాల రాంచరణ్ యువ శక్తి జిల్లా అధ్యక్షులు పబ్బతి రవికుమార్ జనసేన పార్టీ నంద్యాల నియోజకవర్గ సమన్వయకర్త వై విశ్వనాథ్ జనసేన నాయకులు పిడతల సుధాకర్ నంద్యాల రామ్ చరణ్ అభిమానులు మరియు జనసైనికుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నంద్యాల అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్, బైరెడ్డి శబరి మాట్లాడుతూ... జనసైనికులు మెగా అభిమానులు అందరు ఒకతాటిపై వచ్చి మా ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అంతేకాకుండా రామ్ చరణ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మెగా అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే బ్లడ్ డొనేట్ చేయడం వల్ల మరో ఇద్దరికీ సహాయపడడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ బ్లడ్ డొనేట్ చేయాలని అందులో ఎటువంటి అపోహలు పెట్టుకోరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సాయి జయంత్, సందీప్, సురేష్, నగేష్, అమర్, రాజశేఖర్, శ్రీనివాసులు జనసైనికులు మెగా అభిమానులు భారీసంఖ్య లో పాల్గొని రక్తదానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు అందరు కార్యక్రమ నిర్వాహకులను అభినందించి రక్త దాతలకు ప్రశంసా పత్రాలు అందచేయటం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సీతారాం నాయక్



**నర్సంపేట, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట పట్టణంలోని సీజన్ క్లబ్ లో జరిగిన బానోతు మంగాలిబాయి వీరన్న నాయక్ గార్ల కూతురు సాయి ప్రియ-అఖిలనాయక్ గార్ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ చేరకల కమిటీ ఇన్చార్జి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ మాజీ అధ్యక్షులు బాల్నే జగన్, మల్యాల వినయ్ కుమార్,కౌన్సలర్లు గోల్యానాయక్, మినుములురాజు, బీజేపీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు సందీప్ ,కార్యదర్శి విజయ్ సింగ్,సామల ప్రవీణ్ కుమార్ రూరల్ ప్రధాన కార్యదర్శి గంధం రాజు గౌడ్,బిజేవైయం నాయకులు కొంకీస విగ్నేష్, చిలువేరు అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు వయస్సు ఉన్న యువత ఓటరుగా నమోదు చేసుకోకపోతే చేసుకోండి






- **నమోదు కు చివరి తేదీ ఏప్రిల్ 15**
- **అర్బన్ ప్రాంతాల్లో ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా స్వీప్ యాక్టివిటీ కార్యక్రమాలను చేపడుతున్నాం**
- **జిల్లా కలెక్టర్ డా జి.సృజన**

**కర్నూలు, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికల నిర్వహణపై మీడియా ప్రతినిధులతో ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా జి.సృజన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుండి ఎమ్ సిసి అమలు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్, ఫ్లయింగ్స్ స్క్వాడ్ టీమ్, వీడియో సర్విలియన్స్ టీం, వీడియో వీవింగ్ టీం, ఎలక్షన్ ఎస్పెండిచర్ మేనేజ్మెంట్ మానిటరింగ్ టీమ్ లు యాక్టివేట్ అవ్వడం జరిగిందని, స్టాటిక్ సర్విలియన్స్ టీమ్ మాత్రం నోటిఫికేషన్ వచ్చిన తర్వాత యాక్టివేట్ అవ్వడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోనే సి విజిల్ యాప్ ద్వారా ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన జిల్లాలలో మన కర్నూలు జిల్లా 4వ స్థానంలో ఉందన్నారు. సి విజిల్ లో 251 ఫిర్యాదులు రాగా ,ఇందులో ఎమ్ సిసి ఉల్లంఘన ఫిర్యాదులు 89 ఉన్నాయన్నారు..వీటిలో సహేతుకమైన ఫిర్యాదులు 61 ఉన్నాయని, వీటన్నిటి పైన యాక్షన్ తీసుకోవడం జరిగిందన్నారు.. సి విజిల్ ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కరించినట్లయితే 100 శాతం అక్యురసీ వస్తుందని, మన జిల్లా ఇప్పటివరకు 80 శాతం అక్యురసీ ఉందని, వంద శాతం పురోగతి సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేసే ప్రజల ఐడెంటిటీ సీక్రెట్ గా ఉంచడం జరుగుతుందని, ప్రజలు ఎవరికి భయపడకుండా ఎక్కడైనా ఎమ్ సిసి ఉల్లంఘనలు జరిగినట్లయితే ధైర్యంగా సి విజిల్ యాప్ లో ఫిర్యాదులు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్ సిసి ఉల్లంఘనలను పాటించకుండా ప్రచారంలో పాల్గొన్న 21 మంది వాలంటీర్స్ ను సర్వీస్ నుండి తొలగించడం జరిగిందన్నారు. మార్చి 16 నుండి 26 వరకు సీజ్ చేసిన వస్తువులలో కూడా రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 13 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, సి సి కెమెరాలను ఏర్పాటు చేసి లైవ్ ఫీడ్ ని కూడా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. డిసెంబర్ 27 నుండి ఇప్పటివరకు 2 కోట్ల 2 లక్షల 57 వేల రూపాయల విలువగల 76 వేల 686 లీటర్ల లిక్కర్ సీజ్ చేశామని, 3 కోట్ల రూపాయల విలువ చేసే 4.2 కిలోల బంగారం, 60 కిలోల సిల్వర్ సీజ్ చేశామని, రెండున్నర కోట్ల రూపాయల నగదును సీజ్ చేశామని, గత మూడు నెలల నుండి ఇప్పటివరకు మొత్తం 7 1/2 కోట్ల రూపాయలు సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలో ఫార్మ్ 7కి సంబంధించి పెట్టుకున్న దరఖాస్తులను మార్చి 16 వ తేది నోటిఫికేషన్ వచ్చిన సమయం నాటికి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను 10 రోజులలో డిస్పోస్ చేయాల్సి ఉందని, మార్చి 26 వ తేది నాటికి పెండింగ్ లో దరఖాస్తులను డిస్పోస్ చేయడం జరిగిందని, ఇప్పటినుండి ఫార్మ్ 7 దరఖాస్తులను తీసుకోవడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల పబ్లిసిటీ మెటీరియల్ వాహనాల ద్వారా ట్రాన్స్పోర్టేషన్ చేయుటకు, రాష్ట్రం మొత్తం తిరిగే వాహనాల అనుమతి, ఇంటర్ డిస్ట్రిక్ట్ లో తిరిగే వాహనాలకు అనుమతి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్థాయిలో అనుమతి ఇస్తారన్నారు. జిల్లాలో తిరిగే వాహన అనుమతి, హెలికాప్టర్, హెలిప్యాడ్ అనుమతి, జిల్లా మొత్తం తిరిగే వీడియో వ్యాన్ అనుమతి, జిల్లాలో ఎయిర్ బెలూన్‌లా ఏర్పాటుకు జిల్లా ఎన్నికల అధికారి ఇవ్వవలసి ఉంటుందన్నారు. నియోజక వర్గ స్థాయిలో తిరిగే వాహనాలు, ర్యాలీలు తదితర వాటికి సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు అనుమతులు ఇస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. డోర్ టు డోర్ క్యాంపెయిన్ కి సంబంధించి అనుమతులు తీసుకోవాలా? వద్దా ? అనే స్పష్టత రెండు రోజులలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుండి రానున్నదని, అప్పటివరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించాలంటే అనుమతులు తీసుకోవాల్సిందేనని కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 33 వివిధ రకాల సర్వీస్ లు పోస్టల్ బ్యాలెట్ కొరకు నోటిఫై చేయడం జరిగిందని, జర్నలిస్ట్ లకు కూడా పోస్టల్ బ్యాలెట్ వర్తిస్తుందని అది కూడా కేవలం ఎన్నికల కమిషన్ వారి నుండి ఏ జర్నలిస్ట్ కైతే అథారిటీ లెటర్ వస్తుందో వారికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ వర్తిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. వల్నరబులిటీ మ్యాపింగ్ కి సంబంధించి జిల్లా ఎస్పీతో కలిసి లో సమీక్షలు నిర్వహించుకొని 130 లొకేషన్లలో 320 పోలింగ్ కేంద్రాలు వల్నరబుల్, క్రిటికల్ గా గుర్తించి ప్రపోజల్స్ పంపించడం జరిగిందన్నారు.. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ కి సంబంధించిన ప్రతిపాదనలు కూడా పంపడం జరిగిందని, ఎన్నికల కమిషన్ నుండి అప్రూవల్ రాగానే రూమ్ నెంబర్ తో సహా వివరాలను వెల్లడించడం జరుగుతుందన్నారు. ఒక్కవేళ ఎక్కడైనా ఎమ్ సిసి ఉల్లంఘనలు జరిగినట్లయితే ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వారు తన దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఉపసంచాలకులు జయమ్మ, జిల్లా మీడియా నోడల్ అధికారి వెంకట లక్ష్మమ్మ, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బిజెపి టిడిపి జనసేన





**ఎటపాక, మార్చి 27 (పీపుల్స్ మోటివేషన్):-**

రంపచోడవరం నియోజివర్గం ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మోదుగు పెరమయ్య ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బిజెపి టిడిపి జనసేన మండల ముఖ్య నాయకుల సమావేశము జరిగింది ఈ సందర్భంగా బిజెపి టిడిపి జనసేన నాయకులు మాట్లాడుతూ అరుకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తపల్లి గీత మరియు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యేగా శిరీష దేవి నీ ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా అధిష్టానం నియమించడం ఆనందమును వ్యక్తపరిచారు మన ఎంపీ ఎమ్మెల్యేలను మూడు పార్టీల నాయకులందరూ కలిసికట్టుగా ఉమ్మడి అభ్యర్థులను రాష్ట్రంలోనే అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించి ఎన్డీఏ కూటమికి అందించాలని అలాగే కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి పథకాలను ప్రతి ఓటరుకు తెలియజేసి ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ కరోనా కష్టకాలంలో దేశ ప్రజలను ఆదుకొని ప్రతి ఒక్కరికి వ్యాక్షను మరియు ఉచిత బియ్యము అనేక రకాలుగా ప్రజలకు అండదండలుగ నిలిచిన ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అని కొని ఆడారు అలాగే మన రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్ ప్రభుత్వంగా ఏర్పడితే రాష్ట్ర అబివృద్ధి చెందుతుందని తెలియజేశారు డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా ఉంటుందని మూడు పార్టీల నాయకులు గెలుపే ధ్యేయంగా కృషి చేయాలని కోరారు అదేవిధంగా మన అరకు పార్లమెంటులో ని నియోజకవర్గాల వారీగా మంచి అనుభవం ఉన్న నాయకురాలు కొత్తపల్లి గీతా పార్టీలకతీతంగా ప్రజలకు ఎన్నో సేవలందించారు అలాగే వరదలు వచ్చినప్పుడు నీటమునిగి పోయిన గ్రామాలకు సహాయ హాహాకారాలు అందించారు కనుక మనమందరము ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన కొత్తపల్లి గీత మరియు మిరియాల శిరీష దేవి లను గెలిపించుకునే దిశగా ప్రయాణం చేయాలని తెలిపారు అలాగే కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మన రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి బిజెపి టిడిపి జనసేన ప్రభుత్వాన్ని ఏర్పరచుకొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పేరుల రాజు బిజెపి మండల సోషల్ మీడియా కన్వీనర్ నలజాల శ్యామ్ ప్రసాద్ టిడిపి మండల క్లస్టర్ ఇన్చార్జి మాచినేని రాజేష్ జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ బిజెపి కిసాన్ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొల్ల ప్రసాద్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు చింత దుర్గారావు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలూరు వెంకటేశ్వరరావు బూత్ కమిటీ ఇన్చార్జ్ బొల్లా రమేష్ మల్లాడి రాము బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం జయమ్మ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుండెపూడి రమేష్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ముకలపల్లి రామకృష్ణ జనసేన నాయకులు కొట్టే ప్రశాంత్ గద్దల సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । మార్చి । 28 । 2024
జనరల్ న్యూస్ 05

# ఉత్సాహంగా సాగిన 5కె రన్







**నిజామాబాద్, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం 'ఐ ఓట్ ఫర్ షూర్' అనే నినాదంతో నిర్వహించిన 5కె రన్ ఉత్సాహంగా సాగింది. వివిధ వర్గాల వారు స్వచ్ఛందంగా 5కె రన్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిణతి చాటారు. వివిధ శాఖల అధికారులతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున 5కె రన్ లో భాగస్వాములయ్యారు. 5కె రన్ విజయవంతానికి ముందస్తుగానే విస్తృత స్థాయిలో చేపట్టిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇచ్చాయి. పాత కలెక్టరేట్ నుండి చేపట్టిన 5కె రన్ ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్ జెండా ఊపి ప్రారంభించారు. ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ వివిధ వర్గాల వారు ఎన్టీఆర్ చౌరస్తా, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల మీదుగా తిరిగి ఓల్డ్ కలెక్టరేట్ మైదానం వరకు పరుగు నిర్వహించారు. నోడల్ అధికారి నేతృత్వంలో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ 5కె రన్ విజయవంతం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అతి కీలకమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు. పద్దెనిమిదేళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం కల్పిస్తున్న అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా ఓటును వినియోగించుకోవాలని, ప్రజా స్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. 5కె రన్ లో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శంకర్, స్వీప్




# వైసిపి పాలనతో విసిగిపోయిన జనం

## మళ్లీ టిడిపికే పట్టం కడతారు:కొల్లు

**మచిలీపట్నం, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అన్ని వర్గాల వారు ఎందుకు ఓటేశామా అంటున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. జగన్‌రెడ్డి రాక్షస పాలనకు అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. టీడీపీ హయాంలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఐదేళ్లలో బందరు నియోజకవర్గలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. కొనకళ్ళ నారాయణరావు ఎంపీగా ఉన్న సమయంలో జాతీయ రహదారి నిర్మించడం జరిగిందన్నారు. బందరు పోర్టు నిర్మాణానికి భూములు సేకరించామన్నారు. వైసీపీ అధికారం లోకి రాగానే రివర్స్ టెండర్‌తో పోర్టు పనులు ఆగిపోయా యన్నారు. జి ప్లస్ 3 ఇళ్లు ఇస్తామన్న సీఎం జగన్ మాట తప్పారన్నారు. జగన్ అధికారంలో వచ్చిన నాటి నుంచి కక్ష సాధింపు చర్యలు తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. అమరావతి రాజధానిని కాదన్న జగన్‌కు పుట్టగతులుం డవన్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి పునరంకితం కావాల న్నారు. చంద్రబాబు హయాంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టును నిర్మించిన ఘనత దక్కింద న్నారు. పట్టిసీమను తీసుకువచ్చి రైతులకు సాగునీరం దించారన్నారు. జగన్‌రెడ్డి హయాంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకుండా పోయిందన్నారు. ప్రభు త్వానికి ఇచ్చిన ధాన్యానికి ఇప్పటి వరకు చాలా మంది రైతులకు డబ్బు చెల్లించలేదన్నారు. వైసీపీకి ఓటు వేయలేదని, తమకు తాగునీరందించడం లేదని మహిళలు వాపోతున్నారని అన్నారు. పేదలపై భారాలు వేయటమే తప్ప మరొకటి తెలియదని విమ ర్శించారు. పార్టీ సభ్యత్వం 29నుంచే నమోదు అవుతుందన్నారు. రాష్ట్రంలో నాటుసారా, కల్తీ మద్యం ఏరులై పారుతోందన్నారు.

# అనుమతి లేని దుకాణాలపై కేసులు నమోదు చేస్తాం







ఎక్సైజ్ సిఐ యాదగిరి రెడ్డి

**బాన్సువాడ, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

నసురుల్లాబాద్ మండలంలోని నెమ్లి,కంషేట్పల్లి గ్రామాల్లో అనుమతులు లేకుండా కల్లు దుకాణంలో ఏర్పాటు చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ యాదగిరిరెడ్డి తెలిపారు.నసురుల్లాబాద్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో ఎక్సైజ్ ఎస్సై తేజస్విని వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ, బాన్సువాడ ఎక్సైజ్ పరిధిలో అనుమతులు లేకుండా కల్లు దుకాణలు,బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మత్తు పదార్థాలు గంజాయి నాటు సార తయారీ చేస్తున్న వారి సమాచారం ఇచ్చినట్లయితే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఆధ్వర్యంలో ఎక్సైజ్ దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై తేజస్విని, ఎక్సైజ్ సిబ్బంది షరీఫుద్దీన్, బోజారావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇడుపులపాయలో వైఎస్ సమాధివద్ద నివాళి





## ఎన్నికల ప్రచార బస్సుకు ప్రారంభం

## తల్లి విజయమ్మ ఆశిస్సులు తీసుకున్న జగన్

**అమరావతి, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచార బస్సు యాత్రను ప్రారంభించారు. కడప జిల్లా ఇడుపులపాయలోని తండ్రి వైఎస్సార్ సమాధివద్ద నివాళి అర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా తల్లి విజయమ్మ ఆశీస్సులు తీసుకున్నారు. 21 రోజుల పాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలల్తో మేమంతా సిద్దం పేరుతో బస్సుయాత్ర, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసిన జగన్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి పార్టీ శ్రేణుల్లో జోష్‌ను నింపారు. బస్సు యాత్ర వేంపల్లి ,వీరపునాయునిపల్లి, ఉరుటూరు, యర్రగుంట, సున్నపురాళ్ల పల్లి మీదుగా నిర్వహించి ప్రొద్దుటూరులో సాయంత్రం నిర్వహించే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నారు. అక్కడి నుంచి దువ్వూరు, చాగలమర్రి క్రాసింగ్ మీదుగా ఆళ్లగడ్డకు చేరుకుని అక్కడే రాత్రి బస చేస్తారని పార్టీ శ్రేణులు వెల్లడించారు. మేమంతా సిద్ధం పేరుతో జగన్ బస్సు యాత్రను ప్రారంభించారు. ఇడుపులపాయ నుంచి బస్సు యాత్ర ప్రారంభమైంది. గత ఎన్నికల కు ముందు ప్రతిపక్ష నేతగా అనేక హామీలను సీఎం జగన్ ఇచ్చారు. వాటిని నెరవేర్చకపోతే ఈ ఎన్నికల్లో ఓటడగనని అప్పుడే చెప్పారు. సంపూర్ణ మధ్యపాన నిషేదం చేయకున్నా ఓటడగబోనని తెలిపారు. సీపీఎస్ ను వారంరోజుల్లో రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరిస్తానని చెప్పి.. జీపీఎస్ ను తెచ్చి ఉద్యోగులను త్రిశంకు స్వర్గంలో జగన్ ఉంచారు. వైసీపీకి 25కు 25 ఎంపి సీట్లు ఇస్తే ప్రత్యేక హోదా సాధించి తీరుతాం అన్నారు. రాజ్య సభ సీట్లు కలుపుకుంటే అంతకు మించి ఇచ్చినా హోదా ఊసే లేదు. అధికారంలోకి వచ్చాక హోదా విషయంలో వినతి పత్రాలకు మాత్రమే జగన్ పరిమితమయ్యారు మినహా కేంద్రం మెడలు వంచిందీ లేదు.. హోదా అడిగిందీ లేదు. కాళ్లు, గెడ్డాలు పట్టుకోని హోదా కోసం బతిమాలగలం... తప్ప కేంద్రాన్ని ఎదిరించలేం అంటూ జగన్ చేతులెత్తేశారు. ప్రత్యేక హోదా సాధన కోసం అప్పట్లో టీడీపీ ఎంపీలు రాజీనామా చేయాలని పదే పదే ప్రశ్నలు అడిగారు. ఇప్పుడు హోదా అంశంపై జనానికి జగన్ ఏం చెపుతారంటూ విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. నేటికీ విశాఖ రైల్వే జోన్‌పై జగన్ నోరు మెదపిన పాపాన పోవడం లేదు. పోనీ అధికారంలోకి వచ్చాక ధరలను అలాగే ఉంచారా? అంటే అదీ లేదు. నిత్యావసరాల నుంచి విద్యుత్ చార్జీలు, బస్సు టికెట్ రేట్లను అనేక సార్లు ఇబ్బడి ముబ్బడిగా పెంచేశారు. పెరుగుతున్న నిత్యవసరాల ధరలను స్థిరీకరిస్తామని ఆఖరుకు జగన్ చేతులెత్తేశారు. పైగా మద్యపాన నిషేధం విధిస్తామని చెప్పారు. అది జరగకపోగా.. జే బ్రాండ్‌ల పేరిట సొంతంగా మద్యాన్ని తయారు చేసి మరీ జనాన్ని మత్తులో ముంచేశారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# దమ్ముంటే మల్కాజిగిరిలో పోటీ చేయ్





## రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ సవాల్

**హైదరాబాద్, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు. దమ్ముంటే రాజీనామా చేసి.. ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయాలని రేవంత్‌కు కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పని అయిపోయింది.. కేసీఆర్ శకం ముగిసింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలవరు అని రేవంత్ రెడ్డి అన్నారు. దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపెట్టు అని నాకు రేవంత్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి నువ్వు గొప్పోడివి కాదా..? ఒక్క సీటు కూడా గెలవరు అన్నావు కదా.. మల్కాజ్‌గిరి సీటులో పోటీ చేద్దాం. తేల్చుకుందాం రా అని అన్నాను. కానీ స్పందన లేదు. మళ్లీ నోరు ఎత్తలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. మల్కాజ్‌గిరిలో ఈ ఐదేండ్లలో రేవంత్ ఒక్క పని చేయలేదు. ఎవర్నీ పలుకరించినా పాపాన పోలేదు. కాబట్టి ఆవేశానికి పోతే ఓడిపోతానని రేవంత్ భయపడ్డాడు. అందుకే పలుకలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరిలో నిలబడేందుకు భయపడుతున్నాడు. ఏప్రిల్ 18న నామినేషన్లు.. సమయం చాలా ఉంది కాబట్టి రేవంత్‌కు ధైర్యం వచ్చి రాజీనామా చేసి వస్తే నేను వస్తా.. తప్పకుండా నిలబడుతాను. నాకు తెలుసు ఆయన రాడు.. పిరికోడు. నరుకుడు ఎక్కువ.. అసలు విషయానికి వస్తే పారిపోతాడు. చాలా పెద్ద మాటలు, డైలాగులు చెబుతాడు. కానీ ఆచరణలో మాత్రం చూపించడు అని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరిలో జరిగే పోటీ.. కేవలం వ్యక్తుల మధ్య కాదు.. పోటీ మూడు పార్టీల మధ్య. కేసీఆర్ నిలబడ్డారని భావించి పని చేయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి ఎంపీ నియోజకవర్గం పరిధిలోని ఏడు సెగ్మెంట్లలో తుఫానులా మెజార్టీ ఇచ్చారు. మూడు లక్షల యాభై ఓట్ల మెజార్టీ వచ్చింది. కాబట్టి ఇప్పుడు ఇతర పార్టీలు మూడున్నర లక్షలు దాటి ముందుకు వచ్చి గెలవాలి. అయినా కూడా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి. కార్పొరేట్ ఎన్నికల్లో మాదిరిగానే ప్రతి ఇంటికి వెళ్లాలి.

## అడవిపందుల దాడితో పంటలకు నష్టం

**ఆదిలాబాద్, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

ఆదిలాబాద్ జిల్లాలో అడవి పందుల బెడద రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. చేతికొచ్చే పంటలను పందుల మంద ధ్వంసం చేస్తోంది. ప్రధానంగా మక్కపంటకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. పంటల రక్షణతో పాటు ప్రమాదాలను నివారించడానికి అటవీశాఖ అధికారులు పంటలపై దాడి చేస్తున్న అడవి పందులను కాల్చివేతకు చర్యలు చేపట్టారు. పందుల బారి నుంచి పంటలను కాపాడు కునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగిలో రైతులు వేరుశనగ, శనగ, జొన్న పంటలను సాగు చేస్తున్నారు. చేతికి వచ్చిన పంటలపై అడవి పందులు దాడి చేసి

## జగన్ క్యాంప్ కార్యాలయం వద్ద కంటైనర్

**అమరావతి, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

విజయవాడలోని ఏపీ సీఎం వైఎస్ జగన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలోకి కంటైనర్ రాకపై వైసీపీ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఈ విషయాలపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న ఆరోపణలను ఖండించారు. మంగళవారం ఓ కంటైనర్ సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చింది. కంటైనర్‌లో ఏముందంటూ నారా లోకేష్ పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటర్లకు పంపిణీ చేసేందుకే డబ్బులను తరలిస్తున్నారని ఆరోపించారు.కంటైనర్‌లో వచ్చింది బ్రెజిల్ సరుకా? మద్యంలో మెక్కిన వేలకోట్లా, లండన్ పరారీకి ఏర్పాట్లా ? ఏపీ సెక్రటేరియట్ దాచిన దొంగ ఫైళ్లా? అంటూ చేసిన ఆరోపణలపై వైవీ స్పందించారు. చిన్న విషయాన్ని రాద్ధాంతం చేస్తున్నారని, టీడీపీ నాయకులకు ఏ కంటైనర్ చూసినా డ్రగ్స్ కంటైనరే గుర్తొస్తుందని విమర్శించారు. విశాఖ నదీతీరంలో పట్టుబడ్డ డ్రగ్స్ కేసులో టీడీపీ నేతల బంధువులే ఉన్నారని పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో ఉండే ప్రభుత్వ శాఖలకు అవసరమైన ఫర్నిచర్‌ను తీసుకెళ్లారని వెల్లడించారు. లోకేష్ చట్ట సభలకు ఎన్నికైన వ్యక్తి కాదని దొడ్డిదారిన మంత్రి అయి అవగాహన లేక ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల కుంభకోణం

### హరీష్ రావు మాజీ పిఎ అరెస్ట్

### తమకు సంబంధం లేదని హరీష్ కార్యాలయం వెల్లడి

**హైదరాబాద్, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో మరో కేసు సంచలనంగా మారుబోతోంది. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్స్‌లో గోల్‌మాల్ జరిగిందని కేసు రిజిస్టర్ అయింది. ఇందులో మాజీ మంత్రి హరీష్‌రావు వ్యక్తిగత సిబ్బంది అరెస్టు కావడం కేసులో కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నలుగుర్ని అరెస్టు చేశారు. వారిలో హరీష్‌రావు పీఏ నరేష్ ఉన్నాడు. జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం స్పందించింది. 'హరీష్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేసిండనే వార్తతో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించింది. వాస్తవం ఏమిటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్‌గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ రావు కార్యాలయంలో పని చేసే వారు. ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలు డిసెంబర్ 5న ఆదేశాల ప్రకారం, ఆ ఆఫీస్‌ను తర్వాత రోజు రోజున మూసివేసి, సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్ అనే వ్యక్తితో హరీశ్ రావు కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. అయితే ఆఫీసు మూసివేసే క్రమంలో ఎలాంటి సమాచారం లేకుండా కొన్ని సీఎంఆర్ఎఫ్ చెక్కులను తన వెంట తీసుకువెళ్లినట్లు మా దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే మా కార్యాలయం స్పందించి, నరేష్ అనే వ్యక్తిపై ఆనాడే నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. చట్ట ప్రకారం, తగు చర్యలు తీసుకోవాలని కోరాం. కాబట్టి, ఆ వ్యక్తితో హరీశ్ రావుకి గానీ, కార్యాలయానికి గాని ఎలాంటి సంబంధం లేదని తెలిపింది. ఈ వాస్తవాలు గుర్తించకుండా తప్పుడు ప్రచారం జరుగుతోంది. ఒక వ్యక్తి చేసిన తప్పును, మొత్తం కార్యాలయానికి వర్తింపచేయడం బాధాకరం. ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మా కార్యాలయం సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా, ఎన్నో విధాలుగా సహాయంపడింది. ఈ విషయం అందరికి తెలిసిందే. వాస్తవాలు గుర్తించాలని కోరుతున్నాం.' అంటూ ప్రకటన రిలీజ్ చేశారు.

## పంటలు ఎండుతున్నా పట్టింపు ఏదీ

### మండిపడ్డ మాజీమంత్రి కొప్పుల

**పెద్దపల్లి, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, పెద్దపలి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. బుధవారం జిల్లాలోని పెద్దపల్లి మండలం చీకురాయి, భోజన్నపేట గ్రామాల మధ్య హుస్సేన్ మియా వాగు వెంట సాగునీరందక ఎండుతున్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. చీకురాయి శివారులో ఎండుతున్న వరిపంటను చూసి రోదిస్తున్న రైతు ఆకుల వెంకటేష్‌ను ఓదార్యారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేతి కొచ్చిన పంటలు నీళ్లు లేక ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. తక్షణమే రైతులకు సాగు నీరు అందించి పంటలను కాపాడాలన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పలువురు నాయకులు, రైతులు ఉన్నారు.

## ఎండిన పంటలకు పరిహారం చెల్లించాలి

### దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

**మెదక్, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువొచ్చిందని, ఎండిన పంట పొలాలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని నర్సంపల్లి తండాలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుంచి వ్యవసాయం మీద ఆధారపడి బతికే రైతు కుటుంబాలు పంటలు ఎండిపోవడంతో ఎంతో నష్టపోయారన్నారు. పంట పొలాలను కాపాడటానికి ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలని, అది మరిచి ప్రతిపక్ష నాయకులను చేర్చుకోవడానికి పార్టీ గేట్లు ఎత్తుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుభరోసా, రుణమాఫీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత మరి కరెంటు కూడా సక్రమంగా రావట్లేదు..ఇప్పటికైనా నీళ్లు విడిచి పంటలను కాపాడాలని అన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి 15 వేల రూపాయలు పరిహారం అందించాలన్నారు. మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్ నుంచి పంట పొలాలకు నీళ్లను విడుదల చేసి వాగు వంకలు, చెరువు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.

## వైసిపి పాలనలో అన్నివర్గాలకు అన్యాయం

### పలమనేరు ప్రజాగళం సభలో చంద్రబాబు

**చిత్తూరు, మార్చి27(పీపుల్స్ మోటివేషన్) :**

ఐదేండ్ల జగన్ వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా పలమనేరులో ప్రజాగళం పేరిట ప్రచార యాత్రను బుధవారం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ద్దేశించి మాట్లాడారు. ఉమ్మడి చిత్తూరులో 25 ప్రాజెక్టులను రద్దు చేసినా జగన్‌ను రాయలసీమ లోకి రానివ్వద్దని పిలుపునిచ్చారు. ఒక్క సీమ ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని, తన స్వార్థం కోసం ఒక తరాన్ని నాశనం చేశాడని ఆరోపించారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి ప్రజలపై పన్నుల పేరటి పిడిగుద్దులు గుద్దాడని విమర్శించారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ముసుగువీరుడు బయటకు వస్తున్నాడని జగన్ ఎన్నికల ప్రచారం సందర్భంగా వ్యాఖ్యనించారు. రైతులకు సబ్సీడీలు, పొలాలకు నీళ్లు, బిందు సేద్యం పరికరాలు అందించలేదని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల బతుకుల్లో చీకటి నింపిన వ్యక్తులను గుర్తించాలని కోరారు. రాయలసీమ ఒకప్పుడు రతనాల సీమాగా వెలుగొందిదని, నేడు ఎడారిగా మారే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. సీమ సాగునీటి రంగంలో ఎన్టీఆర్ మార్పు తెచ్చారని , తెలుగు గంగ , హంద్రీనీవా, నగరి, గాలేరును ప్రారంభించారని గుర్తు చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । మార్చి । 28 । 2024



# రోగనిరోధకశక్తిని పెంచే బూస్టర్.!

చలికాలంలో మొదలయిందంటే చాలు ఎన్నో రకాల రోగాలు గడప దగ్గర కాచుకొని ఉంటాయానడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.మరీ ముఖ్యంగా బ్యాక్టీరియల్ మరియు ఫంగల్ ఇన్ఫెక్షన్ లు ఎక్కువగా ఉంటాయి.వాటి నుండి మన శరీరాన్ని పోలీసుల్లా రక్షించే రోగనిరోధక శక్తి వ్యవస్థ బలంగా ఉండటం చాలా ముఖ్యం.అటువంటి రోగనిరోధక శక్తికి బూస్టర్ లాగా పని చేసే కొన్ని రకాల ఆహార పదార్థాలతో తయారుచేసిన హల్వా చాలా బాగా ఉపయోగపడుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు.అంతే కాక చలికాలంలో జీర్ణ శక్తి కూడా మందంగిస్తుంది.ఈ హల్వా తినడంతో జీర్ణ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది.అటువంటి హల్వాకు కావాల్సిన పదార్థాలేంటో,అది ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం పదండీ.. ఈ హల్వాకు కావాల్సిన పదార్థాలు చాలా తక్కువ.కానీ ఫలితం మాత్రం చాలా గొప్పగా ఉంటుంది.వీటిలో ముఖ్యంగా అల్లం 100గ్రామ్స్,బెల్లం అరకేజి,ఇలాచి 5 తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మందం పాటి బాండీ తీసుకుని,స్టవ్ మీద పెట్టి బెల్లం, గ్లాస్ నీళ్ళు వేసి బాగా పాకం వచ్చేలా చేసుకోవాలి.కొంచెం తీగ పాకం వస్తున్నప్పుడే 100 గ్రామ్స్ అల్లంని తురిమి,అందులో వేసి బాగా ఉడికించాలి.ఇది బాగా దగ్గర పడుతూన్నపుడే ఇలాచి పౌడర్ని వేసి పక్కన పెట్టుకోవాలి.ఇది బాగా చల్లారిన తర్వాత ఒక గాజు గ్లాసులు నిల్వ ఉంచుకుంటే ఎన్ని రోజులైనా నిల్వ ఉంటుంది. ఈ హల్వా ముక్కలను రోజు ఉదయాన్నే తీసుకోవాలి. వీటిని తీసుకునేటప్పుడు కొంచెం తులసి నీళ్ల వేసి తీసుకోవడం చాలా ఉత్తమం.దీనివల్ల కూడా రోగనిరోధక శక్తి బలపడుతుంది.బెల్లం మధుమేహానికి గురిచేస్తుంది అనుకునేవారు బెల్లం ప్లేస్ లో పటిక బెల్లం కానీ,తాటి బెల్లం వాడడం ఉత్తమం.

చలికాలంలో ఎక్కువగా పిల్లలే అధిక రోగాలకు గురవుతుంటారు.వారికి కూడా ఈ హల్వా ముక్కలను రోజుకు ఒకటి ఇవ్వడం చాలా ముఖ్యం.ఇది ఘాటుతో తినలేక పోతూ ఉంటే వాటిపై తేనె వేసి ఇవ్వడంతో వారు ఇష్టంగా తింటారు.అంతేకాక రోగనిరోధకశక్తిని మరింత బలపరుచుకోవాలి అంటే విటమిన్ సి అధికంగా ఉన్న ఆహారాలను తీసుకోవడం కూడా చాలా ఉత్తమం.



# ఇవి తిన్నారంటే గుండె జబ్బులు రావు?



జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, కొవ్వు ఉండే పదార్థాలను తీసుకోవడం ఇంకా వ్యాయామం చేయకపోవడం వంటి కారణాల వల్ల చాలా మంది గుండె సంబంధిత సమస్యల బారిన పడుతున్నారు. అసలు వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ సమస్యల బారిన పడుతున్నారు. కొందరు గుండె సమస్యల కారణంగా తమ ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. అయితే శరీర ఆరోగ్యం చక్కగా ఉండాలన్నా ఇంకా గుండె సమస్యలు మన దరి చేరకుండా ఉండాలన్నా మనం మన ఆహారపు అలవాట్లల్లో ఖచ్చితంగా చాలా మార్పులు చేసుకోవాలి. ఇక గుండె సమస్యలు రాకుండా ఉండాలంటే ముఖ్యంగా జంక్ ఫుడ్ కు, తీపి పదార్థాలకు, నూనెలో వేయించిన పదార్థాలకు చాలా దూరంగా ఉండాలి.కొవ్వు కలిగిన పదార్థాలకు బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే చాలా మంది ప్రోటీన్ అనేది మాంసాహారంలో ఎక్కువగా ఉంటుందని భావిస్తారు. కానీ మాంసాహారాన్ని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తరుచూ మాంసాహారాన్ని తినడం వల్ల గుండె సమస్యలు అధికమవ్వడంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి మాంసాహారానికి బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఇతర ఆహారాలను తీసుకోవాలి. పల్లీలు, రాజ్మా ఇంకా సోయాచిక్కుళ్లు వంటి ఆహారాల్లో కూడా ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలను తినడం వల్ల శరీరానికి కావల్సిన ప్రోటీన్ లభించడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా చాలా బాగా మెరుగుపడుతుంది.ఇంకా శరీరంలో కొవ్వు నిల్వలు తగ్గుతాయి. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇంకా అలాగే శరీరంలో ఎక్కువగా ఉండే కొలెస్ట్రాల్ ను తగ్గించుకోవడానికి చాలా మంది కూడా అన్నాన్ని తీసుకోవడం మానేస్తున్నారు. అయితే అన్నానికి బదులుగా అంతే శక్తిని ఇచ్చే ఇతర ఆహారాలను తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ విధంగా అన్నానికి బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి మంచి శక్తి లభిస్తుంది. ఇంకా కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలాగే గుండె సంబంధిత సమస్యలు కూడా దరి చేరకుండా ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# జున్నుతో లెక్కలేనన్ని ప్రయోజనాలు?

మనకు పాల నుంచి తయారయ్యే రుచికరమైన పదార్థాల్లో జున్ను కూడా ఒకటి. జున్ను రుచి గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. దీనిని అందరూ చాలా ఇష్టంగా తింటారు.ఆవు లేదా గేదె దూడలను జన్మించినప్పుడు వచ్చే పాలతో ఈ జున్నును తయారు చేస్తారు. బెల్లం లేదా పంచదార, యాలకుల పొడి ఇంకా మిరియాల పొడి వేసి ఈ జున్నును తయారు చేస్తూ ఉంటారు. జున్నును తీసుకోవడం వల్ల మనం రుచితో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. జున్నులో కూడా దాదాపు పాలల్లో ఉండే పోషకాలు అన్ని ఉంటాయి. జున్నును తీసుకోవడం వల్ల మన శరీరానికి కావల్సినంత క్యాల్షియం ఇంకా విటమిన్ డి లభిస్తుంది. అందువల్ల ఎముకలు, దంతాలు ధృడంగా, ఆరోగ్యంగా మారతాయి. ఇంకా కీళ్ల నొప్పులు కూడా తగ్గుతాయి. జున్నును తీసుకోవడం వల్ల జీర్ణశక్తి బాగా మెరుగుపడుతుంది. అలాగే మలబద్దకం సమస్య కూడా ఈజీగా తగ్గుతుంది.జున్నులో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. జున్నును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. మన శరీరం బలంగా తయారవుతుంది. ఇంకా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.అలాగే ఇన్ఫెక్షన్స్ మన దరి చేరకుండా ఉంటాయి. మన శరీరానికి తక్షణ శక్తిని అందించడంలో జున్ను బాగా సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల మనం రోజంతా చాలా ఉత్సాహంగా పని చేసుకోవచ్చు. అలాగే నీరసం, బలహీనత వంటివి మన దరి చేరకుండా ఉంటాయి. జున్నును తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగా మెరుగుపడుతుంది. అలాగే వృద్ధాప్య ఛాయలు మన దరి చేరకుండా ఉంటాయి.ఇంకా మన చర్మం పొడిబారకుండా అందంగా ఉంటుంది. ఈ విధంగా జున్ను మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మధ్యకాలంలో షాపుల్లో కూడా జున్ను పొడి లభిస్తుంది.



కల్తీ చేసిన జున్ను పొడిని మార్కెట్ లో అమ్ముతున్నారు. అయితే ఇలా కల్తీ జున్ను పొడితో జున్ను తయారు చేసి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలగకపోగా మనం అనారోగ్య సమస్యల బారిన పడాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# కొత్తిమీర జ్యూస్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే?

కొత్తిమీర వాడకం వల్ల మనం చేసే వంటలు చూడడానికి అందంగా ఉండడంతో పాటు మంచి వాసన వస్తూ చాలా రుచిగా ఉంటాయి.కొత్తిమీరతో కొత్తిమీర చట్నీ ఇంకా కొత్తిమీర రైస్ వంటి వాటిని కూడా తయారు చేస్తూ ఉంటాము.ఇక వంటల్లో కొత్తిమీరను వాడడం వల్ల రుచితో పాటు మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. దీనిలో మన శరీరానికి అవసరమయ్యే చాలా పోషకాలు ఉంటాయి. అయితే కొత్తిమీరని వంటల్లో వాడడానికి బదులుగా దీనిని జ్యూస్ గా చేసి తీసుకోవడం వల్ల మనం చాలా ప్రయోజనాలను పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఇక కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది.అలాగే వైరస్, బ్యాక్టీరియాల వల్ల కలిగే ఇన్ఫెక్షన్ ల బారిన పడకుండా ఉంటాము. ఇంకా వాతావరణ మార్పుల కారణంగా చాలా మంది తరుచూ ఇన్ఫెక్షన్ ల బారిన పడుతూ ఉంటారు. అలాంటి వారు కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ జ్యూస్ ను తాగడం వల్ల గాయాలు ఇంకా దెబ్బలు త్వరగా మానుతాయి. అలాగే రక్తహీనత సమస్య తగ్గుతుంది. కంటి చూపు బాగా మెరుగుపడుతుంది. కీళ్ల నొప్పులు ఈజీగా తగ్గుతాయి. దీనిలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో బాగా సహాయపడుతుంది. కొత్తిమీర జ్యూస్ ను తాగడం వల్ల దంతాలు ఇంకా చిగుళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎముకలు చాలా ధృడంగా తయారవుతాయి. ఇంకా అంతేకాకుండా కొత్తిమీర జ్యూస్ ను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఇంకా శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. షుగర్ వ్యాధితో బాధపడే వారు ఈ జ్యూస్ ను తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. ఇంకా అలాగే కొత్తిమీరతో జ్యూస్ చేసి తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది. ఈ విధంగా కొత్తిమీర జ్యూస్ మన ఆరోగ్యానికి చాలా మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



# నడవడం కంటే పరిగెత్తటం మంచిదా?



నేటి కాలంలో చాలా మంది బరువుసమస్యతో బాధపడుతున్నా రు. చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా అధిక కొలెస్ట్రాల్ తో ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య అధికంగా ఉంటుంది. ఈ క్రమంలో బరువు తగ్గడానికి కొన్ని ప్రత్యేక మెడిసిన్స్, ఆయుర్వేద మందులు అందుబాటులోకి వస్తున్నాయి. కానీ ఇవి సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయి. దీంతో అవసరమైన మెడిసిన్స్ కొన్ని తీసుకుంటూ పర్సనల్ గా కొన్ని రకాల వ్యాయామం చేయడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు అని కొందరు పరిశోధకులు తేల్చారు. ప్రతిరోజు ఇలా చేయడం వల్ల త్వరగా బరువు తగ్గుతారని అమెరికాకు చెందిన పరిశోధన సంస్థ నిర్వహించిన అధ్యయనం వెల్లడిస్తోంది.మహిళల్లో బరువు అధికంగా పెరగడం వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అమెరికా పరిశోధన సంస్థ తెలిపిన ప్రకారం బరువు అధికంగా ఉన్న వారిలో గర్భాశయం, రొమ్ము, పేగు క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాగే గుండె సమస్యలు కూడా త్వరగా సంక్రమించే ప్రమాదం ఉంది. ఇటువంటి ప్రమాదాల నుంచి తప్పించుకునేందుకు మెడిసిన్స్ మాత్రమే కాకుండా ప్రతిరోజూ ఇలాంటి వ్యాయామం చేయాలని అంటున్నారు.సాధారణంగా బరువు తగ్గడానికి ప్రతి ఒక్కరూ వాకింగ్ చేస్తున్నారు. అయితే వాకింగ్ చేయడం వల్ల శారీరక శ్రమ తక్కువగానే ఉంటుంది. దీంతో అధిక కేలరీలు కరుగవు. ఇదే సమయంలో నడవడం కంటే పరుగెత్తడం వల్ల ఎక్కువ కేలరీలు తగ్గించేంచుకునే అవకాశం ఉంటుంది. నడవడం కంటే పరుగెత్తిన వారిలో గుండె, ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలోని కాల్షియం స్థాయిలు తగ్గి ఎముకలు గట్టిపడతాయి. ఎముకల జాయింట్లను కూడా సంరక్షిస్తుంది. నడిచే వారిలో కంటే పరుగెత్తిన వారిలో చర్మ సమస్యలు కూడా దరిచేరవు. వీరిలో పోషకాలు సమద్ధిగా సరఫరా అవుతాయి. వ్యర్థాలు త్వరగా బయటకు పోతాయి. రన్నింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలు కదులుతాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చాలా మందిలో ఆస్టియోపోరోసిస్ ముప్పు కనిపిస్తుంది. కానీ పరుగెత్తిన వారిలో ఈ సమస్య పరిష్కారం అవుతుంది. అందువల్ల నడవడం కంటే పరుగెత్తిన వారిలో దీర్ఘకాలిక సమస్యలు కూడా ఉండవని అమెరికా పరిశోధకులు తేల్చారు.

# కొవ్వును కరిగించే ద్రాక్ష రసం..



పొట్ట చుట్టూ కొవ్వు భారీగా పేరుకుపోయిందా..? మీ శరీర ఆకృతిని మీరే అద్దంలో చూసుకోలేకపోతున్నారా..? బెల్లీ ఫ్యాట్ ను కరిగించుకునేందుకు ముప్ప తిప్పలు పడుతున్నారా..? డోంట్ వర్రీ మీకు ద్రాక్ష రసం అద్భుతంగా సహాయపడుతుంది. శరీరంలో పేరుకుపోయిన కొవ్వును కరిగించే సామర్థ్యం ద్రాక్ష రసానికి ఉంది. రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే బెల్లీ ఫ్యాట్ మాయం అవ్వడమే కాదు మరెన్నో ఆరోగ్య లాభాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి ఇంతకీ ఆ లాభాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ద్రాక్ష రసాన్ని ఎలాంటి చక్కర వేయకుండా ఇంట్లోనే తయారు చేసుకోండి. ఉదయం లేదా మధ్యాహ్నం సమయంలో ద్రాక్ష రసాన్ని తీసుకోవాలి.రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసాన్ని తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ద్రాక్ష రసం శరీరంలో వేడిని పుట్టించి.. కొవ్వును వేగంగా కరిగిస్తుంది. కొద్దిరోజుల్లోనే మీ బాన పొట్టను ఫ్లాట్ గా మారుస్తుంది. అలాగే ద్రాక్ష రసంలో ఎన్నో రకాల మినరల్స్, విటమిన్స్ ఉంటాయి.ప్రస్తుత ఈ చలికాలంలో కచ్చితంగా ద్రాక్ష రసాన్ని తీసుకోవాలి. ద్రాక్ష రసంలో ఉండే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ మన ఇమ్యూనిటీ పవర్ ను ఇంప్రూవ్ చేస్తాయి. సీజనల్ వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాగే ద్రాక్ష రసం తాగడం వల్ల చలిని తట్టుకునే సామర్థ్యం లభిస్తుంది. చర్మం కూడా హెల్తీగా, హైడ్రేటెడ్ గా ఉంటుంది. అంతేకాదు రోజుకు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. జీర్ణ క్రియ వేగవంతంగా పనిచేస్తుంది. తలనొప్పి, నీరసం, అలసట వంటివి ఉన్నప్పుడు ఒక గ్లాస్ ద్రాక్ష రసం తాగితే వెంటనే రిలీఫ్ అవుతారు. ఫుల్ ఎనర్జిటిక్ గా మారతారు. ఇక ద్రాక్ష రసంలో ఉండే కాల్షియం విటమిన్ కె ఎముకలను సైతం దృఢంగా మారుస్తాయి.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## అదితితో సిద్దార్థ్ రహస్య వివాహం



కోలీవుడ్ హీరో సిద్దార్థ్ మళ్లీ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తుంది. తెలుగు నటి అదితి రావు హైదరీని సిద్దార్థ్ వివాహం చేసుకున్నట్లు సమాచారం. వనపర్తి జిల్లాలోని శ్రీరంగపురం ఆలయంలో ఈ పెళ్లి జరుగగా.. ఇరు కుటుంబాలు సహా అత్యంత సన్నిహితులు ఈ వివాహంకు హాజరయినట్లు తెలుస్తుంది. అయితే వనపర్తి సంస్థానాధీశుల వారసుల్లో నటి అదితి రావు హైదరి కూడా ఒకరు అన్న విషయం తెలిసిందే. దీంతో పురోహితులు దగ్గరుండి ఈ పెళ్లి జరిపించినట్లు సమాచారం. అయితే ఈ పెళ్లిపై అటు సిద్దార్థ్ కానీ.. ఇటు అదితి రావు హైదరీ కానీ ఎటువంటి ప్రకటన చేయలేదు.

## క్లీంకారను క్లిక్ మనిపించిన ఫోటో

తిరుపతి శ్రీ వేంకటేశ్వరుని సన్నిధానంలో మెగా ప్రిన్సెస్ క్లీంకార ఫేస్ రివీలైంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన దంపతులకు గత ఏడాది జూన్ 20న పాప జన్మించిన విషయం తెలిసిందే. పాపకు మెగా ఫ్యామిలీ క్లీంకార అనే నామకరణం చేసింది. అయితే క్లీంకార జన్మించి 9 నెలలు గడుస్తున్నా కూడా పాప ఫేస్‌ని మాత్రం మెగా ఫ్యామిలీ ఇప్పటి వరకు రివీల్ కానివ్వలేదు. ఈ విషయంలో మెగా ఫ్యామిలీ చాలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తోంది. పాప ఎక్కడ బయట కనిపించినా.. ఫేస్ కనిపించకుండా కవర్ చేస్తూ వచ్చారు. కానీ రామ్ చరణ్ బర్త్‌డే స్పెషల్‌గా క్లీంకార ఫేస్ రివీలైంది. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా రామ్ చరణ్ దంపతులు, కూతురు క్లీంకారతో కలిసి వెళ్లి తిరుమల శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గుడిలోకి చెర్రీ దంపతులు వెళుతుండగా.. క్లీంకార ఫేస్ కాస్త రివీల్ అయ్యింది. ప్రస్తుతం క్లీంకార పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తోంది.

## రామ్‌చరణ్‌కు పుష్ప బర్త్‌డే విషెస్



టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు చరణ్‌కు బర్త్‌డే విషెస్ తెలియ జేసారు. చరణ్‌కు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ బర్త్‌డే విషెస్ తెలిపాడు. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను పోస్ట్ చేశాడు. హ్యాపీ బర్త్ డే మై మోస్ట్ స్పెషల్ కజిన్.. లవ్ యూ అంటూ విషెస్ తెలిపాడు అల్లుఅర్జున్. ఇక ఈ వీడియో చూస్తే.. బన్నీ, చెర్రీ ఏదో ఈవెంట్‌లో ఇద్దరు కలిసి డ్యాన్స్ చేస్తున్నట్లు ఉంది. కాగా ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




## ఫ్యామిలీ స్టార్ ప్రచార ప్రమోషన్లు షురూ

టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. 'ఫ్యామిలీ స్టార్' ట్రైలర్ కూడా మార్చి 28న విడుదల చేయనున్నట్లు తెలిపింది. అయితే ఈ మూవీ విడుదలకు ఇంకా 8 రోజులే ఉండటంతో సినిమా విజయం సాధించాలని హోమం నిర్వహించింది శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్. ఎస్‌వీసీ బ్యానర్ అధినేత దిల్‌రాజ్‌తో పాటు శిరీష్ ఈ హోమం నిర్వహించగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హీరో విజయ్ దేవరకొండ వచ్చాడు. ఇక హోమంలో పాల్గోన్న విజయ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీనువైట్ల, గోపీచంద్ సినిమాకు నిర్మాతల కష్టాలు





చాలా కాలం తరువాత దర్శకుడు శ్రీను వైట్ల మళ్ళీ ఒక సినిమా మొదలెట్టారు. ఈసారి గోపీచంద్ తో ప్లాన్ చేశారు, వేణు దోనేపూడి అనే నిర్మాత చిత్రాలయం బ్యానర్ మీద ఈ సినిమాని గత సంవత్సరం సెప్టెంబర్ లో మొదలెట్టారు. షూటింగ్ కూడా కొంత అయింది. అయితే ఈ సినిమా షూటింగ్ మొదలెట్టిన కొన్ని రోజులకే నిర్మాత వేణు దోనేపూడి చేతులెత్తేసినట్టు పరిశ్రమలో ఒక టాక్ నడిచింది. అతనికి తెలిసిన ఇంకో నిర్మాత దగ్గర కొంత డబ్బులు తీసుకొని మరికొన్ని రోజులు షూటింగ్ చేసినట్టుగా సమాచారం. అయితే ఆమధ్య 'భీమా' ప్రచారాలకు వచ్చిన గోపీచంద్ ని తను చేస్తున్న శ్రీను వైట్ల సినిమా గురించి, ఆ సినిమా నిర్మాతలు మారుతున్నారా అన్న ప్రశ్న అడిగితే తనకు తెలియదని దాటవేసారు. 'నేను శ్రీను వైట్లతో మాట్లాడి చాలా రోజులు అయింది, ఈ 'భీమా' సినిమా ప్రచారాల్లో వున్నాను' అని తప్పుకున్నారు గోపీచంద్. అయితే అప్పటికే ఆ సినిమా నిర్మాత వేణు దోనేపూడి తన దగ్గర డబ్బులు లేవని, ఈ ప్రాజెక్ట్ కి ఇంక తాను పెట్టలేను అని చెప్పేసారు అని పరిశ్రమలో టాక్ నడిచింది. అయితే ఈ ప్రాజెక్ట్ ని 'మజిలీ' సినిమా నిర్మాతలు సాహు, హరీష్ పెద్ది తీసుకుంటారని ఆమధ్య ఒక ప్రచారం కూడా పరిశ్రమలో నడిచింది. ఎందుకంటే ఆ నిర్మాతలు వేణు కి బాగా తెలిసినవారు అని, వాళ్ళ దగ్గర కూడా కొంత డబ్బు తీసుకున్నారు అని ఒక టాక్ నడిచింది. కానీ ఇప్పుడు అనూహ్యంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ పేరు వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిపి వేణు దోనేపూడి ఈ సినిమాని నిర్మించనున్నారని ఒక అధికార ప్రకటన వచ్చింది. అంటే ఈ సినిమా తిరిగి తిరిగి మళ్ళీ పీపుల్ మీడియా వాళ్ళ దగ్గరకి వచ్చిందని అనుకుంటున్నారు. అయితే మరి 'మజిలీ' నిర్మాతలు ఎందుకు తప్పుకున్నారో తెలియదు కానీ, ఈ ఆగిపోయిన సినిమాకి నిర్మాత టిజి విశ్వప్రసాద్ తీసుకోవటం ఆసక్తికరం. చాలా కాలం తరువాత మళ్ళీ మంచి విజయంతో రావాలన్న దర్శకుడు శ్రీను వైట్ల సినిమాకి ఇలా కష్టాలు మొదట్లోనే ఆరంభం అయ్యాయి. అయితే ఇప్పుడు పెద్ద సంస్థ అయిన టిజి విశ్వప్రసాద్ తీసుకున్నారు కాబట్టి ఈ సినిమా విజయవంతంగా షూటింగ్ పూర్తి చేసుకొని విడుదల అవుతుంది అనే నమ్మకం దర్శకుడికి, నటుడు గోపీచంద్ కి ఇప్పుడు వచ్చి ఉంటుంది అని అంటున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com